## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.07-01-2019.**

## "స్త్రీ శక్తి" బృందాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆధునిక టెక్నాలజీతో కూడిన వైర్‌లెస్ మైక్ సిస్టమ్‌ను అందించిన పోలీస్ కమీషనర్ గారు

విజయవాడలో ప్రజలకు రక్షణ, భద్రత కల్పించి, వారిలో భద్రతా భావాన్ని పెంపొందించేంకు పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.డి.తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఈ మధ్య కాలంలో పోలీస్ శాఖ పలు సంస్థాగతమైన వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ముందుకు వెళ్ళడం జరుగుతోంది. ముఖ్యంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళల భద్రత, రక్షణ, సామాజిక సమస్యలు, హక్కుల పరిరక్షణ, సహాయ సమాచారం తదితర పలు అంశాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో మహిళలకు మరిన్ని మెరుగైన సేవలు అందించి అండగా నిలవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఏపి డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ చొరవతో "స్త్రీ శక్తి" బృందాలను ది.17.12.2018న ప్రతిష్టాత్మకంగా విజయవాడ నగరంలో తొలిసారి పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించి విజయవాడ నగర రహదారులపైకి తీసుకురావడం జరిగింది.

పోలీస్ కమీషనరేట్‌లో అన్ని జోన్‌లలో తిరుగుతున్న వాహనాల ద్వారా ప్రజలకు స్త్రీ శక్తి బృందాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధునిక టెక్నాలజీతో కూడిన వైర్‌లెస్ మైక్ సిస్టమ్‌ను ది.07.01.2019న కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ గారు స్త్రీ శక్తి బృందాలకు అందజేయడం జరిగింది.

వీటి ద్వారా ముఖ్యంగా కళాశాలలు, బహిరంగా ప్రదేశాలు, బస్‌స్టాపులు, సమస్యాత్మక ప్రదేశాలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలు, సినిమా థియేటర్లు మరియు రహదారులపై అలాగే పాఠశాలల్లో మహిళా సమస్యలు, వాటి పరిష్కారం, విపత్కర పరిస్థితులను ఎలా అధిగమించాలి, మహిళా చట్టాలు తదితర అంశాల గురించి అవగాహన కలిగించి చైతన్య పర్చడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ వంటి విషయాలను ఈ వైర్‌లెస్ మైక్ సిస్టమ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, ఎస్.బి, ఏ.డి.సి.పి శ్రీ చంద్రశేఖర్, సి.ఎస్.డబ్ల్యూ ఏడిసిపి శ్రీ శ్రీనివాస్ ఎస్.బి, ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు మరియు శక్తి టీమ్ బృందాలు తదితరులు పాల్గొన్నారు.

-- xx --